జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక


చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 24-11-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 173 పేజీలు: 8 వెల : రూ.7



* గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టును వ్యతిరేకిస్తున్న రైతులు * 1383 ఎకరాల భూముల సేకరణలో అధికారులు * ఇచ్చేది లేదంటున్న ఉద్దాన రైతులు * ప్రారంభమైన నిరసనలు, సమావేశాలు * రంగంలోకి దిగిన ప్రజా సంఘాలు



File No.BIAC-13022/5/2024-LA-APADCL

ANDHRA PRADESH AIRPORTS DEVELOPMENT CORPORATION LIMITED

From
The Managing Director,
AP Airports Development Corporation Ltd.
4th Floor, IHC Corporate Office,
Mangalagiri,
Andhra Pradesh.

To
The District Collector,
Srikakulam District.

Sir,

Lr.No.BIAC-13022/5/2024-LA-BIAC-LA-APADCL,C.No:-2590675,Dt:-24/10/2024

Sub:- APADCL - Development of Green field Airport at palasa in Srikakulam District - Request to submit Sy.Nos with extents and estimated cost - Reg.

Ref:- Rc. No.1420/2024/G1. dated.03/10/2024. Of Collector's Office Srikakulam.

In this reference above cited the District Collector, Srikakulam has informed that an extent of Ac 1383.71cents is available at palasa in Srikaku[illegible] the development of Green field Airport as detailed below.

| | Name of the Village | Zeroyath (in Acres) | Govt. Land (in acres) | Total land (in acres) |
|---|---|---|---|---|
| | | [illegible] | | 929.61 |
| 2. | Mandasa | | | [illegible] |
| 3. | Mandasa | | | 7.02 |
| 4. | Vajrapukott[illegible] | | | [illegible]5.12 |

# ఉద్దానంలో.. మరో ఉద్యమం






ఉద్దానంలో మరో ఉద్యమ జ్వాల రగులుకునేటట్టు కనిపిస్తోంది. గతంలో సోంపేటలో థర్మల్‌ప్లాంట్ వివాదం తారాస్థాయికి వెళ్లిన విషయం తెలిసిందే.

ఇప్పుడు గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టు నిర్మాణం విషయంలో మరోసారి ఉద్దానవాసులు ఉద్యమబాట పట్టేలా ఉంది. గ్రీన్‌పోర్టు ఎయిర్‌పోర్టు నిర్మాణం వల్ల జిల్లా రూపురేఖలు మారే అవకాశం ఉంది. ఎంతోమందికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు దొరికే అవకాశం ఉంది. ఇప్పటికే హుదుద్, తిత్లీ, తదితర తుపాన్లతో పచ్చటి ఉద్దానం మోడుగా మారి.. రైతులకు ఉపాధి లేకుండా పోయింది. ఈ సమయంలో ఎయిర్‌పోర్టు వల్ల వేలాది ఎకరాలు పోతే తాము ఎలా బతికేదని, తమ కుటుంబాలకు దిక్కెవరని ఉద్దానవాసులు ప్రశ్నిస్తున్నారు. అయితే అదే సమయంలో ఉద్దాన రైతుల జీవన ప్రమాణాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.

6లో




జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

**మెళియాపుట్టి, నవంబర్ 23 (వార్త):** అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి చెందిన ఘటన మెళియాపుట్టి మండలంలో శనివారం వెలుగుచూసింది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పూండి పర్లాకిమిడి రహదారి మార్గంలో జోడూరు గ్రామ సమీపంలో శనివారం రోడ్డు పక్కన పొదలలో ఓ మృతదేహం ఉందని స్థానికులు అందించిన సమాచారం మేరకు ఎస్ఐ రమేష్ బాబు వెళ్లి పరిశీలించారు. కాగా, కుమారుడు కోటిలింగాల సోమేశ్వరరావు (28) కనిపించడం లేదని దుర్భలాపురం గ్రామానికి చెందిన తల్లిదండ్రులు మల్లేశ్వరరావు, రాజేశ్వరిలు గురువారం ఫిర్యాదు చేశారు. ఈ మృతదేహం విషయమై సోమేశ్వరరావు తల్లిదండ్రులకు పోలీసులు సమాచారం అందించారు. మృతదేహాన్ని చూసిన తల్లిదండ్రులు తమ కుమారుడేనని నిర్ధారించారని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ బాబు తెలిపారు.

# ప్రజోపయోగ సమస్యలపై చర్చించండి

*** సభ్యులు తెలిపిన సమస్యలు పునరావృతం కాకుండా చూడాలి * జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్**




**శ్రీకాకుళం టౌన్, నవంబర్ 23 (వార్త):** ప్రజలకు ఉపయోగపడే సమస్యలపైనే ఈ సమావేశంలో చర్చించాలని జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ సభ్యులకు సూచించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో శనివారం ఏర్పాటు చేసిన జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్‌లతో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సభ్యులు తెలిపిన సమస్యలు పునరావృతం కాకూడదని అధికారులకు సూచించారు. భూగర్భ గనుల శాఖ డిడి మోహనరావు మాట్లాడుతూ జిల్లా నుండి సుమారు 1350 కోట్ల రూపాయలు ప్రభుత్వానికి రెవెన్యూ అందిస్తున్నట్లు వివరించారు. 9.13 లక్షల టన్నులు ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇంత వరకు ఎన్ని కేసులు పెట్టారని వైస్ చైర్మన్ సిరిపురం జగన్మోహన్ రావు అడుగగా 106 కేసులు పెట్టినట్లు మైన్స్ డిడి పేర్కొన్నారు. రీచ్‌లలో సిసి కెమేరాలు లేవని సభ్యులు అడుగగా సోలార్‌తో ఏర్పాటు చేయడం వల్ల అవి సరిగా పనిచేయడం లేదని డిడి చెప్పారు. సీసీ కెమెరాలు ఏయే రీచ్‌లలో లేవో ఆ వివరాలు కలెక్టర్‌కు తెలియజేయాలని చైర్‌పర్సన్ సూచించారు. పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణ చైతన్య మాట్లాడుతూ డోల, పల్లెపేట గ్రామాల నుండి ఇసుక తరలించి లారీలో తరలిస్తున్నారని, ఒడిశా బిల్లులతో ఇసుక తరలిస్తున్నారని, దీనిపై దృష్టి సారించి ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని కోరారు. ఈ విషయాన్ని పరిశీస్తామని డిడి తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ డిఎంహెచ్ఓ డాక్టర్ బి.మీనాక్షి మాట్లాడుతూ ఆరోగ్య శాఖ ద్వారా చేపడుతున్న కార్యక్రమాలు, పథకాలను వివరించగా వైస్ చైర్మన్ జగన్మోహనరావు మాట్లాడుతూ గ్రామాల్లో ఆర్ఎంపి వైద్యులపైనే ఆధారపడుతున్నారని, శాఖా పరమైన సిబ్బంది అన్ని సమయాల్లో అందుబాటులో ఉండాలని చెప్పగా గ్రామ స్థాయి నుండే వైద్య సిబ్బంది స్థానికంగా ఉంటున్నారని, వారి సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని డిఎంహెచ్ఓ తెలిపారు. ఉద్దానంలో కిడ్నీ పేషెంట్లకు సంబంధించి మృతుల రేటు పెరుగుతుందని, డయాలసిస్ యూనిట్లు పెంచాలని చైర్‌పర్సన్ సూచించారు. డిసిహెచ్ఓ మాట్లాడుతూ డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని, సరిపోయే పడకలు కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. మెడిసిన్‌పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సభ్యులు సీతారాం చెప్పారు. చర్యలు తీసుకుంటామని రిమ్స్ సూపరింటెండెంట్ షకీలా మందులపై చేపడుతున్న చర్యలపై వివరించారు. విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ సభ్యుల పరిధిలో ఉన్న సమస్యలను తెలియజేయాలి తప్ప వ్యక్తిగత దూషణలు, పార్టీలపై మాట్లాడకూడదని చెప్పారు. హిరమండలం జడ్పీటీసీ సభ్యులు బుజ్జి బాబు మాట్లాడుతూ కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఒక వ్యక్తి మహాత్మాగాంధీ ఆసుపత్రికి వెళుతున్నారని, కేన్సర్ పేషెంట్లకు పెన్షన్ వచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. వంగర మండలం ఎంపిపి ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ మాట్లాడుతూ 39 కోట్లుతో 29 పంచాయతీలకు అభివృద్ధి పనులకు మండలం నుండి తీర్మానం చేయగా కొన్ని పంచాయతీలకు మాత్రమే పనులు మంజూరు చేశారని, అన్ని గ్రామాలు అభివృద్ధి చెందాలని, మిగిలిన గ్రామాలకు నిదులు మంజూరు చేయాలని కోరారు. శాసన మండలి సభ్యులు పాలవలస విక్రాంత్ మాట్లాడుతూ ధాన్యం సేకరణ పాలసీని ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. అధికారులంతా ప్రోటోకాల్ పాటించి సమావేశాలకు అందరిని పిలవాలన్నారు. దీనికి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రోటోకాల్ జిఓ ప్రకారం ప్రజా ప్రతినిధుల అందరిని పిలవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. సమావేశంలో జడ్పీ సీఈవో ఎల్ఎన్వి శ్రీధర్ రాజ, జడ్పీటీసీ, ఎంపీపీలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల జిల్లా అధికారులు, సభ్యులు పాల్గొన్నారు.



1 నుంచి ప్లాస్టిక్ ఫ్రీ

## దేవాలయంగా తీర్చిదిద్దుతాం

*** అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయ ఈవో భద్రాజీ**



**అరసవల్లి, నవంబర్23 (వార్త):** ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత సూర్య నారాయణ స్వామి దేవాలయాన్ని ప్లాస్టిక్ ఫ్రీ దేవాలయంగా తీర్చిదిద్దుతామని ఆలయ ఈవో యర్రంశెట్టి భద్రాజీ తెలిపారు. శనివారం ఆలయ ఆవరణలోని ఇంద్రపుష్కరిణి వద్ద గల వైజయంతి కళా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్1 నుంచి పూర్తిగా ప్లాస్టిక్ ఫ్రీ దేవాలయంగా మార్చేందుకు కృషి చేస్తామన్నారు. దేవాలయం చుట్టుప్రక్కల షాపుల్లో ప్లాస్టిక్ సంచులు అమ్మకుండా చూస్తామన్నారు. ఎవరైనా విక్రయిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ పి.వి.వి.డి.ప్రసాద్, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ టి.సుధీర్ కుమార్, అరసవల్లి వార్డు ఇన్చార్జ్ తెలుగు నాగరత్నం, శానిటేషన్ ఇన్స్పెక్టర్ ఎ.శ్రీధర్, ఆలయ సూపరింటెండెంట్ ఎస్.కనకరాజు పాల్గొన్నారు.

### శాశ్వత అన్నదానానికి లక్ష వితరణ

అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థానంలో శాశ్వత అన్నదాన పథకానికి కోనసీమ జిల్లావాస్తవులు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, పుట్ట ఫణికుమార్, శ్రీనివాసరావు, లక్ష్మీ దంపతులు రూ.1,08,000లు చెక్కును ఆలయ సూపరింటెండెంట్ ఎస్.కనక రాజుకు శనివారం అందజేశారు. అంతకుముందు వారు స్వామి వారిని దర్శిం చుకున్నారు.



## కేసులకు భయపడను

*** గతంలో మంత్రులను తిట్టిన పవన్‌పై కేసు పెట్టరేం? * ప్రజల భూములు దోచుకోవడానికే ఎయిర్‌పోర్టు అంటూ డ్రామాలు * రైతులకు మద్దతుగా తాను పోరాడుతా * ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్**



**శ్రీకాకుళం, నవంబర్ 23 (వార్త):** రెండేళ్ల కిందట పవన్ కళ్యాణ్‌ను తిట్టానని తనపై కేసు పెట్టారని.. ఆనాడు మంత్రులను తిట్టిన పవన్‌పై ఎందుకు కేసులు పెట్టలేదని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ప్రశ్నించారు. కేసులకు భయపడేది లేదన్నారు. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు హోటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పవన్ కళ్యాణ్ ఆనాడు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడిన తర్వాతనే తాను మాట్లాడానని చెప్పారు. రెండేళ్ల తర్వాత తనపై కేసు పెడతారా అని ప్రశ్నించారు. వైసీపీ కార్యకర్తలను అరెస్ట్ చేసి స్టేషన్ల చుట్టూ తిప్పుతున్నారని, దీన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఎన్ని కేసులు పెట్టినా, అరెస్టు చేసినా తాను సిద్ధమేనన్నారు. కేసులకి అదిరిపోయే, బెదిరిపోయే మనిషిని కాదన్నారు. జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హోదా ఇస్తే ఆయన అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తారని భయంతో ఆ హోదా ఇవ్వడం లేదన్నారు. సంప్రదాయాల ప్రకారం పిఏసి చైర్మన్ ప్రతిపక్ష పార్టీ నేతలకి ఇవ్వాల్సి ఉండగా అది కూడా ఇవ్వలేదన్నారు. నిబంధనలను, సంప్రదాయాలను కూటమి ప్రభుత్వ కాలరాస్తుందన్నారు. మూలపేట పోర్టు వైసీపీ హయాంలో 75 శాతం పూర్తయిందన్నారు. ఇప్పుడు మిగిలిన పనులు పూర్తిచేయకుండా ఎయిర్ పోర్ట్ పేరుతో హడావుడి చేస్తున్నారన్నారు. ప్రజల నుంచి భూములను దోచుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారని ఆరోపించారు. ప్రజల భూముల పరిరక్షణ కోసం తన వంతుగా వారికి మద్దతుగా పోరాటం చేస్తానన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మండిపడ్డారు.



## పోలీస్‌స్టేషన్ల ఆకస్మిక తనిఖీ

**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 23 (వార్త):** జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి శనివారం శ్రీకాకుళం పట్టణంలో ట్రాఫిక్, మహిళా పోలీస్ స్టేషన్‌తో పాటు ఎచ్చెర్ల, లావేరు పోలీస్ స్టేషన్‌లను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పలు ముఖ్యమైన రికార్డులు నిర్వహణ, పోలీసు సిబ్బంది తీరుపై ఆరా తీశారు. ట్రాఫిక్ పోలీసులు సమయానికి ట్రాఫిక్ పాయింట్లు వద్ద ఉండి సక్రమంగా బాధ్యతలు నిర్వహించాలన్నారు. నిరంతరం పట్టణ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించి మద్యం తాగి వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేయాలన్నారు. మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ డ్రైవింగ్‌లో పట్టుబడిన వారి తల్లిదండ్రులకు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. ప్రతిరోజు మహిళ పోలీస్ స్టేషన్ సిబ్బంది పట్టణ పరిధిలో ఉన్న పాఠశాలలు, కళాశాలలు సందర్శించి గుడ్ టచ్ బ్యాడ్ టచ్ అనే అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. సంకల్పం పేరిట మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, దుష్ప్రభావాలు, సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు.

## రెండు కేజీల గంజాయితో వ్యక్తి అరెస్టు



**శ్రీకాకుళం క్రైం, నవంబర్ 23 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో గంజాయి విక్రయిస్తున్న గూనపాలెంనకు చెందిన లండ కుమార్‌ను ఒకటో పట్టణ ఎస్ఐ హరికృష్ణ, సిబ్బంది గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌లో శనివారం ఆ నిందితుడిని మీడియా ముందు పోలీసులు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సీఐ పైడపునాయుడు మాట్లాడుతూ లండ కుమార్ చెడు అలవాట్లకు బానిస య్యాడని, అదనపు అదాయం కోసం గంజాయిని గతకొద్ది రోజులుగా విక్రయిస్తున్నాడన్నారు. గంజాయి పొట్లాలు కట్టి నగరంలో కొందరికి అమ్మకాలు చేస్తున్నాడని తెలిసిందన్నారు. తమకు అందించిన సమాచారం మేరకు శ్రీకాకుళం నగరంలోని 80 అడుగుల రోడ్డులో ఎస్ఐ హరికృష్ణ సిబ్బందితో కలిసి లండ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారన్నారన్నారన్నారు. అతని వద్ద నుంచి సుమారు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. గంజాయిని స్వాధీనం చేసుకున్నామని, లండ కుమార్‌పై కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

## పది కేజీల గంజాయి స్వాధీనం

**కోటబొమ్మాళి:** మాదక ద్రవ్యాలు విక్రయాలు జరిపిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏఎస్పీ పి. శ్రీనివాసరావు హెచ్చరించారు. కోటబొమ్మాళి పోలీస్ స్టేషన్‌లో సిఐ కె. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కోటబొమ్మాళి మండలంలోని జర్జంగి గ్రామ సమీపంలో శనివారం ఉదయం గంజాయి అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంలో స్థానిక ఎస్ఐ వి.సత్యన్నారాయణ సిబ్బందిలో కలిసి ఒడిశా రాష్ట్రానికి చెందిన సురతాజన, జన సుస్మిత, విజయ్‌సింగ్, అర్జునసింగ్, ఆసిస్ జనలను పట్టుకొని వారి వద్ద ఐదు ప్లాస్టిక్ సంచులలో ఉన్న 10 కేజీల గంజాయిను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఒడిశాకు చెందిన ప్రదీప్ అనే వ్యక్తి వద్ద నుంచి కొనుగోలు చేసి కోటబొమ్మాళి, పోలాకి, నరసన్నపేట, టెక్కలి పరిసర ప్రాంతాల్లో ఉన్న గ్రానైట్, పాలీష్ తదితర పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులకు, యువకులకు విక్రయిస్తున్నట్టు నిందితులు తెలిపారన్నారు. వీరిపై కేసు నమోదు చేశామన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## కొర్రాయి గోపాల్ మృతి తీరని లోటు



**మందస, నవంబర్ 23(వార్త):** మందస టీడీపీ నాయకుడు కొర్రాయి గోపాల్ ఇటీవల మరణించారు. ఆయన కుటుంబాన్ని పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, ప్రధాన కార్యదర్శి లబ్బ రుద్రయ్య, తెలుగు యువత నాయకుడు ముడుమంచి నవీన్ కుమార్, తామాడ ధర్మ తదిత రులు శనివారం పరామర్శించారు. మృతుని కుటుంబానికి సంతాపం తెలిపారు. గోపాలు మృతి పార్టీకి తీరని లోటన్నారు.

# అపార్‌తో అవస్థలు ఇంతింత కాదయా..!

**పలాస, నవంబర్ 23(వార్త):** జాతీయ విద్యా విధానంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అపార్‌తో విద్యార్థులకు, తల్లిదండ్రులకు కష్టాలు ఎదురవుతున్నాయి. విద్యా సంసల్లోని రికార్డులకు..ఆధార్ కార్డులోని అంశా లకు పొంతన కుదరకపోవడంతో వారు పడుతున్న ఇక్కట్లు ఇంతింత కాదు. ఆధార్‌లో తప్పుల సవరణ కోసం బర్త్ సర్టిఫికెట్ కోసం దరఖాస్తు చేసేందుకు విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల ఆధార్ కేంద్రాలకు పంచాయతీ రెవెన్యూ కార్యాలకు క్యూ కొడుతున్నారు ఇదే అదునుగా గ్రామాల్లో కొంతమంది దళారీలు డబ్బులు ధరించడానికి ప్రయత్నిస్తున్నారు. పాప అంశానికి సంబంధించిన పనులు ఆన్లైన్లో





జరగాలంటే దళారులకు విద్యార్థుల తల్లిదండ్రులు ఆశ్రయిస్తున్నారు. నోటరీ అప్డేట్ లను వద్దకు ఆశ్రయిస్తున్నారు ఒక్కొక్క విద్యార్థి నుండి చాలా మొత్తం వరకు డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని వినికిడి భర్త సర్టిఫికెట్ ప్రతిపాదనలు రెవిన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి ఆ ప్రతిపాదన పంపాలంటే సంబంధిత ఉద్యోగులకు పరిస్థితి ఎదురవుతుంది.

లంచాలు ఇవ్వకపోతే పనులు జరగకుండా ఉన్నాయి. ఇటుపక్క విద్యార్థులు వారి తల్లిదండ్రులు నాన నరకయాత్రకు గురవుతున్నారు అపార్ పేరుతో ఎస్సీ, మధ్య పేద తరగతిలో నిరుపేద వర్గానికి చెందిన తల్లిదండ్రులు పనులు కోసము తిరిగి తిరిగి ఆర్థికంగా దోపిడీకి గురవుతున్నారు. వారి రోజువారి కోడి పనులు పెట్టి తమ పిల్లల పనులు కోసం కార్యాలకు పనుల నిమిత్తం తిరుగుతున్నారు సర్టిఫికెట్స్ ప్రతిపాద నలు చేసే తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థులు తల్లిదండ్రులు కితకిత ఆడుతున్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను కేంద్రం వీడాలి

**మందస, నవంబర్ 23(వార్త):** కేంద్ర ప్రభుత్వ రైతు,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న జిల్లా కలెక్టరేట్, పలాస ఆర్డీఓ కార్యాలయాలు వద్ద జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.మోహనరావు, సిఐటియు నాయకులు ఆర్.దిలీప్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం మందస సి.ఐ.టి.యు కార్యాలయం లో టియు, రైతు సంఘాలు సమావేశం లో ఆయన మాట్లడుతూ కేంద్ర ప్రభుత్వం రైతు, కార్మిక వ్యతరేక విధానాలను అమలు చేస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్యం 2021సంవత్సరం రైతులు పోరాట ఫలితంగా మూడు వ్యవసాయ నల్ల చట్టాలను రద్దు చేసి అన్ని పంటలకు మద్దతు ధర గ్యారంటీ చట్టం చేస్తామని వ్రాతపూర్వంగా ఇచ్చిన హామీ నేటికి అమలు చేయలేదని అన్నారు. గత 10 ఏళ్ళలో బిజెపి కార్పొరేట్లకు రూ.19.28లక్షలకోట్లు రుణమాఫీ, పన్నురాయితీ, ప్రోత్సాహాల పేరుతో ప్రజల ధనాన్ని దోచిపెట్టిందని అన్నారు. విశాఖస్టీల్ ప్లాంట్ తో సహా భారీపరిశ్రమలు, గనులు, సముద్రతీరాన్ని కారుచౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నీ ప్రైవేటుకు అమ్ముతాం లేదా మూసివేస్తాం అనే విధానాన్ని బిజెపి అమలుచేస్తున్నదని దుయ్యబట్టారు. సుప్రీంకోర్టు చెప్పినా స్కీంకార్మికులు అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్నభోజన కార్మికులను 'కార్మికులుగా' గుర్తించడంలేదు. కార్మికులు ఎంత కాలం పనిచేసినా పర్మినెంట్ చేయడం లేదు. కడుపుమండి కార్మికులు తిరగబడతారని 29 కార్మిక చట్టాలను 4 లేబర్ కోడ్ లుగా కేంద్రం మార్చింది. స్వాతంత్ర్యం ముందునుంచి పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసి కార్మికులను బానిసలుగా పనిచేయించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రచేస్తున్నాయి. లక్షలాది మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఉపాధి పథకానికి



కేంద్ర ప్రభుత్వం తూట్లు పొడిచి ఈ సంవత్సరం 6 కోట్ల మంది లబ్ధిదారులను తగ్గించింది. మతోన్మాదాన్ని రెచ్చగొట్టి కార్మికవర్గాన్ని చీల్చాలని బిజెపి, ఆర్ఎస్ఎస్ నిరంతరం ప్రయత్నిస్తున్నాయి. దుర్మార్గమైన 4 లేబరు కోడ్లను వెంటనే రద్దుచేయాలని, జీడి పంటకు మద్దతు ధర ప్రకటిస్తూ జీవో జారీ చేయాలని డిమాండ్ చేసారు. విశాఖస్టీల్ ప్రైవేటీకరణను ఆపాలని కోరారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలి. కార్పొరేట్ పన్ను 32% పెంచాలి. అత్యంత ధనికుల సంపద, వారసత్వ పన్నుల పునరుద్ధరణ చేయాలని డిమాండ్ చేసారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం మండల కార్యదర్శి మట్ట ధర్మారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పి. అప్పలస్వామి, ఎస్.జగ్గారావు, చిన్నారావు, శాంతారావు తదితరులు పాల్గొన్నారు.


# 1000 లీటర్ల బెల్లం ఊటల ధ్వంసం



**మందస, నవంబర్ 23(వార్త):** మందస మండలంలోని కొండలోగాం పరిధిలోని గిరిజన ప్రాంతాల్లో నాటుసారా తయారీ,అమ్మకాలపై ప్రొహిబిషన్, ఎక్సైజ్ సోంపేట సీఐ కె. బేబి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. 1000లీటర్ల బెల్లం ఊటలను గుర్తించి, ధ్వంసం చేశారు. నాటుసారా తయారీకి వినియోగించే ప్లాస్టిక్ డ్రమ్ములు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ బేబి మాట్లాడుతూ నాటుసారాను సమూలంగా అరికట్టే దిశగా చర్యలు తీసుకున్నామన్నారు. ఏఈఎస్టీఎఫ్ పలాస టీంతో దాడులు నిర్వహించామన్నారు. కల్లుగీత కార్మికులకు, టీఎఫ్టీ, టీసీఎస్ సభ్యులకు ప్రత్యేక సమావేశం నిర్వహించి, సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగిందన్నారు. కల్లులో ఎటువంటి కల్తీలు జరుపరాదని, ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ఇంటింటి సర్వేను త్వరగా పూర్తి చేయాలి

**వంగర, నవంబర్ 23(వార్త):** వంగర మండలంలోని చేపట్టిన ఇంటింటి సర్వేను గ్రామ సచివాలయ సిబ్బంది త్వరిత గతిన పూర్తి చేయాలని వంగర మండల పంచాయతీ విస్తరణ అధికారి (ఈఓపీఆర్డీ) కెల్ల. రామారావు ఆదేశించారు. శనివారం మద్దువలస గ్రామ సచివాలయాన్ని ఆయన ఆకస్మి కంగా సందర్శించారు. గ్రామ సచివా లయం సిబ్బంది వివరాలను, హాజరు పట్టికను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటిని జియో ట్యాగ్ చేసి ,కుటుంబ యజమాని అతంటికేషన్ చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మడ్డువలస సచివాలయ పంచాయతీ సెక్రెటరీ శాసపు గణేష్ , ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్ జి రవికుమార్, సర్వేయర్ ఎం రాజు సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.





## బాలిగాంలో కళాకారులకు సన్మానం

**మందస, నవంబర్ 23(వార్త):** బాలిగాం గ్రామంలో శ్రీఅభయ ఆంజనేయ ఆలయ ధర్మకర్తలు రిటర్డ్ డీపీఓ స్వర్గీయ చమళ్ళ ప్రకాశరావు ఆయన కుమార్తె బొడ్డ మంజుల జ్ఞాపకార్థం ఆలయం 30వ వార్షికోత్సవం సందర్భంగా కళాకారులకు ఘనంగా సన్మానించారు. ప్రకాశరావు కుమారుడు బొడ్డ కిషోర్ బాలిగాం గ్రామపంచాయతీలోని భజన కళాకారులందరినీ ఆలయం వద్ద సన్మానించారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ భజనలు ద్వారా సమాజానికి ఎంతో మానసిక ఆనందం జరుగుతుందని, కళాకారులు వారసత్వంగా ఈ సాంప్రదాయ భజన లుకు జీవం పోస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో కోదండరాం, చమళ్ళ జోగారావు, రాజారావు, దుప్పట్ల నారాయణరావు సుధాకర్, పాపారావు, శివ కేశవరావు, కిరణ్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మెకానిక్‌కి ఆర్థిక సాయం



**పలాస, నవంబర్ 23(వార్త):** ప్రమాదమునకు గురైన మెకానిక్ కార్మికుడు కింతాడ నిరంజన్ కు పరామర్శించిన సందర్బంగా..గాయపడిన నిరంజన్ కు సిద్ది విగ్నేశ్వర మెకానిక్ సంక్షేమ సంఘం పలాస వారి తరుపున 16,000 అర్థక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంఘం గౌరవ అధ్యక్షులు దువ్వాడ శ్రీకాంత్ అధ్యక్షులు :బేవర చిన్నబాబు, వెరిచర్ల శంకర్ , బోయన రాజు, పన్నీరు బాను, సైన రంగా, హేమకుమార్, డొక్కర రాజారావు , పులారి దుర్యోధన, మల్లా వినయ్ పాల్గొన్నారు.

## ఆటో బోల్తా ..ఇద్దరికి తీవ్ర గాయాలు

**జలుమూరు, నవంబర్ 23(వార్త):** జలుమూరు మండలం చల్లవానిపేట కూడలిలోని పెట్రోల్ బంకు ఎదురుగా శనివారం ఆటో బోల్తా పడింది. స్థానికుల వివరాల మేరకు.. జలుమూరు నుంచి నరసన్నపేట వైపు ముగ్గురు ప్రయా ణికులతో వస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటో రహదారి పక్కనున్న పొలాల్లో దూసుకుపోయింది. ఆటోలో ప్రయా ణిస్తున్న లచ్చుమ్మ, నీలకంఠంకు తీవ్ర గాయాలు కాగా, 108 వాహనంలో నరసన్నపేట ఆసుపత్రికి తరలించారు.



## సారవకోటలో ఇద్దరి అరెస్టు

**సారవకోట, నవంబర్ 23(వార్త):** సారవకోట మండలంలో మద్యం అక్రమ విక్రయాలపై పాతపట్నం ఎక్సైజ్ సీఐ కృష్ణారావు ఆధ్వర్యంలో దాడులు చేశారు. సారవకోట, బొంతు గ్రామాలకు చెందిన ఇద్దరిని అరెస్టు చేశారు. సారవకోట చెందిన రగుతు అప్పారావు వద్ద 8 మద్యం సీసాలు, జగ్గారావు నుంచి 10 సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అక్రమంగా మద్యం తరలిస్తుండగా వీరిని పట్టుకున్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన

**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** సైబర్ నేరాల పట్ల ప్రాథమిక స్థాయిలోనే ప్రతి ఒక్కరు అవగాహన పరచుకోవాలని సీఐ జే శ్రీనివాసరావు తెలిపారు. శనివారం నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్థానిక ప్రిన్సిపల్ డాక్టర్ లత ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్ఫోన్ యాప్ల ద్వారా వచ్చే లోన్పై ఆసక్తి చూపవద్దని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై దుర్గాప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.



## రైతు సంఘం నాయకుల పర్యటన



**మందస, నవంబర్ 23(వార్త):** గ్రీన్ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణం కారణంగా భూములు కోల్పోతున్న ప్రాంతాల్లో రైతుసంఘం నాయకులు, రైతు నాయకులు పర్యటించారు. ఉద్దానంలో ప్రతిపాదిత గ్రామాలైనభేతాళపురం, రాంపురం, లక్ష్మీపురం, ఎం.గంగువాడ, టి.గంగువాడ గ్రామాల్లో పర్యటించి,రైతుల అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఎయిర్ పోర్టువద్దని, మా జీడి తోటల భూములే మాకు ముద్ద అని నినాదాలు చేశారు. అనంతరం రాంపురం పంచాయతీ ఎదుట నిరసన తెలిపారు.



## టైలరింగ్ శిక్షణ ధ్రువపత్రాల పంపిణీ

**ఇచ్ఛాపురం, నవంబర్ 23(వార్త):** శ్రీకాకుళం జిల్లా, ఇచ్ఛాపురం మండలం, ఈదుపురం గ్రామంలో సేవ కార్యక్రమం ఆశ్రమం ప్రారంభించారు. ఐమ్ ఫర్ సేవ నుండి స్వామి దయానంద సరస్వతి శిష్యులు స్వామి స్థైత్యనంద సరస్వతి మరియు స్వామి విశ్వేశ్వనంద అక్షర ఎడ్యుకేషనల్ ట్రస్ట్, బొడ్డు.లక్ష్మిదేవి చారిటబుల్ ట్రస్ట్, మేనెజింగ్ డైరెక్టర్ బొడ్డు.జగదీశ్ రావు ఆధ్వర్యంలో ఈ ఆశ్రమం ప్రారంభించారు. ఈదుపురం, కవిటి మరియు సోంపేట మండలాల 37గ్రామాలలో సంధ్య గురుకులాలు వున్నాయి. అదేవిదంగా రెండు టైలరింగ్ శిక్షణ కేంద్రాలు కూడా నడపబడుతున్నాయి. టైలరింగ్ కోర్స్ పూర్తి చేసిన వాళ్లకు ధ్రువపత్రాలు అందించారు. సంధ్య గురుకులంలో 4సంవత్సరాలనుండి విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు వస్త్రదానం చేసారు. మునుముందు ఈ కార్యక్రమాలు ఇదేవిధంగా కొనసాగిస్తామని సేవ సంస్థ యాజమాన్యం తెలిపారు.

## పశువులను తరలిస్తున్న వాహనం స్వాధీనం




**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకొని స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ సి.హెచ్. దుర్గాప్రసాద్ తెలిపారు. శనివారం తెల్లవారుజామున నరసన్నపేట మండలం మడపాం టోల్ ప్లాజా వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా ఈ వాహనాన్ని పరిశీలించామన్నారు. ఈ వాహనంలో సుమారు 20 పశువులు ఉన్నట్లుగా గుర్తించామన్నారు. వీటిని తిలారు నుంచి విజయనగరం ఆలమండ సంతకు తరలిస్తున్నామని వాహన సిబ్బంది తెలియజేశారని ఆయన తెలిపారు.

## రబీలో రైతులు జాగ్రత్తలు పాటించాలి



**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** ఖరీఫ్ సీజన్ తర్వాత వచ్చే రబీ పంటలో వేసే పంటలకు సంబంధించి రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ సీడ్ ప్రొడక్షన్ మేనేజర్ జలంధర్ తెలిపారు. శనివారం నరసన్నపేట మండలం సత్యవరంలో స్థానిక రైతు సేవ కేంద్రంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ ఏడాది సాగునీరు కూడా తక్కువగా ఉండడం వలన తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుందని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఏడి రవీంద్రభారతి ఏవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## నరసన్నపేటలో 3 వేల మీటర్ల ఏర్పాటు

**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** విద్యుత్ శాఖకు సంబంధించి స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏఈ కే కోటేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. నరసన్నపేట పంచాయతీలో మూడు వేల స్మార్ట్ మీటర్లు సంబంధిత కంపెనీ ప్రతినిధులు మీటర్లను ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ముందుగా దుకాణాలకు వీటిని ఏర్పాటు చేస్తున్నారని వివరించారు. ఇప్పటివరకు సుమారు 900 మీటర్లు ఏర్పాటు చేశామని వివరించారు. త్వరలోనే ఇవి అమలు అవుతాయి అన్నారు.



## మంచినీటి పైప్ లీక్.. వృథాగా పోతున్న నీరు

**వంగర, నవంబర్ 23(వార్త):** వంగర మండలంలోని మెట్ట మగ్గూరు గ్రామం వద్దను మంచినీటి పైపునకు లీకులు ఏర్పడ్డాయి. దీంతో పది పది హేను రోజులుగా మంచినీరు బయటకు పోతుంది. ఇన్ని రోజులుగా మంచినీరు బయటకు పోవటమే కాకుండా, ఆ నీరు లీకులు వల్ల ఆ వీది కూడా బురద మయంగా తయారైనమా సంబంధిత యంత్రాం గం పట్టించుకోవటం లేదన్న ఆరోపణలున్నాయి. ఈ లీకులు రోజు,రోజుకు కొంచెం కొంచెం పెద్దవిగా తయారైతే వంగర మండలంలో రెండు మగ్గూరు గ్రామాలతో పాటు, ఓనె అగ్రహారం, సంగాం గ్రామాలకు కూడా తాగునీరు మున్ముందు సరఫరా నిలిచిపోయే ప్రమాదముంది. చిన్న లీకులు సమయంలోనే సంబంధిత అధికారులు అవసరమైన మరమ్మతులు చేసి, మంచి నీటి సరఫరాకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయా గ్రామాల్లో నుంచి ప్రజలు కోరుతున్నారు. మెట్ట మగ్గూరు గ్రామం వద్ద గల కొండ మీదను గత కొన్నేళ్ల క్రితం రూ.10 కోట్లతో మంచి నీటి పథకాన్ని అప్పట్లో ఏర్పాటు చేశారు. ఈ పథకం వల్ల వంగర,రేగిడి మండలాల్లో సుమారుగా 23 గ్రామాలకు నీటి సరఫరా జరుగుతుంది. ముందుగానే తక్షణమే అధికారులు కల్పించుకుని చర్యలుచేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** నరసన్నపేట న్యాయస్థానంలో డిసెంబర్ 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకొని ఎక్కువ కేసుల రాజీకి అందరూ సహకరించాలని జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ కోరారు. శనివారం స్థానిక న్యాయస్థాన పరిధిలో ఉన్న నరసన్నపేట, పోలాకి, పోలీసు అధికారులతో, న్యాయవాదులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. కేసుల పరిష్కారానికి దృష్టి సారించాలని ఆమె స్పష్టం చేశారు.



## విద్యార్థులు లక్ష్యసాధన దిశగా పయనించాలి




**మందస, నవంబర్ 23(వార్త):** విద్యార్థులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయవద్దని కాశీబుగ్గ రూరల్ సీఐఎం.తిరుపతిరావు కోరారు. మందస పట్టణంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమం, మేనేజ్మెంట్‌వసతిగృహంలో చదువుకుంటున్న విద్యార్థులతో సంకల్పం సమావేశం నిర్వహించారు. సీఐ తిరుపతిరావు మాట్లాడుతూ గిరిజన విద్యార్థులకు ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొండకోనల్లో మీ తల్లిదండ్రులు కష్టపడుతూ చదివిస్తున్నారని, వారి ఆశలను అడియాశలు చేయవద్దని హితవు పలికారు. ర్యాగింగ్ చేయవద్దని, మాదవ ద్రవ్యాల జోలికి పోవద్దన్నారు. భవిష్యత్తు చక్కగా తీర్చిదిద్దుకోవాలని నాశనం చేసుకోవద్దన్నారు. మత్తు పదార్థాలకు బానిస కావద్దని, మంచి పౌరులుగా ఎదగాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సవర రామారావు, బేరింగ్ అప్పారావు, సవర దానేసు, ఉపాధ్యాయయులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలులో జాగ్రత్తలు పాటించాలి

**ఇచ్ఛాపురం, నవంబర్ 23(వార్త):** ఇచ్ఛాపురం మండలం ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో జాగ్రత్తలు పాటించాలని వ్యవసాయ అధికారి భార్గవి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శనివారం టెక్నికల్ అసిస్టెంట్, డేటా ఎంట్రీ ఆపరేట్, వ్యవసాయ సహాయకులతో ధాన్యం కొనుగోలు సమయంలో పాటించ వలసిన, విధి విధానాలు, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సంతోష్, సివిల్ సప్లై ట్రైనింగ్ డిపార్ట్మెంట్, మండల వ్యవసాయ అధికారి పాల్గొన్నారు. ఈ సంవత్సరం ప్రతి రైతూ ధాన్యం కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. క్వింటాల్ ధాన్యం సాధారణ రకంరూ.2300గా, గ్రేడ్ ఏ రకం రూ.2320లుగా ప్రభుత్వం నిర్ధారించారని చెప్పారు.



## ముస్లిం సోదరులతో బీజేపీ నాయకుల భేటీ

**మందస, నవంబర్ 23(వార్త):** మందస మండలం మందస రాజు గారు కోటా దగ్గర నివాసితులు మైనారిటీ ముస్లీం సోదరులు బి.జె.పి పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి చాలా ఉత్సాహంగా ఉన్నారని బీజేపీ నాయకులు అన్నారు. జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మహ్మద్ ఫయజ్ అహ్మద్ ఆధ్వర్యంలో మందసలో ముస్లీం సోదరులతో సమావేశం నిర్వహించారు. దుదిష్టి మాట్లాడుతూ బి.జె.పి. మైనారిటీ సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నదని ఇది చాలా మందికి తెలియటం లేదన్నారు. కేంద్రం ప్రభుత్వం బి.జె.పి పార్టీలో ముస్లీం పట్ల ఆసక్తి ఉందని చెప్పారు.



అందుకే అవగాహన సదస్సు నిర్వహించిందన్నారు. ఫైయజ్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలు కూడా ఎలాంటి సమస్యలు ఉన్నా, వారికి ఉపయోగపడే విధంగా బి. జె. పి. పార్టీ కృషి చేస్తుంది అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కుడా అనేక రాయితీలు ప్రోత్సాహకాలు ఉచితంగా బియ్యాన్ని, ఇస్తుందని తెలిపారు. బీమా రక్షణ పథకం 10 లక్షలు రూపాయలు ఇస్తుందని చెప్పారు. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి పేదలకు ఇళ్లు మంజూరు చేసిందని గుర్తు చేశారు. కార్యక్రమంలో బి.జె.పి. నాయకులు శ్రీరామనంద స్వామి, వైస్యరాజ్ రాజు, లక్ష్మణ రావు, చిరంజీవి పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## 29న శ్రీకాకుళంలో మాలల గర్జన

**కాశీబుగ్గ, నవంబర్ 23(వార్త):** ఈనెల 29 వ తేదీన శ్రీకాకుళం లో జరుగు. మాలల జిల్లా నలుమూలల నుంచి విధిగా జనం తరలిరావాలని ఎస్సి వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు తెప్ప పాపారావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉద్దానం ప్రజలను బలోపేతం చేస్తూ, ఉద్దానం అడ్డా ఉద్యమాల గడ్డ అనే నినాదంతో ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసే విధంగా పలాస నియోజకవర్గంలో ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి పలాస డివిజన్ నుంచి శ్రీకాకుళం లో బహిరంగ ర్యాలీ, ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చినటువంటి తీర్పు క్షుణ్ణంగా పరిశీలించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేయడం రాజ్యాంగా నికి విరుద్ధమని రెండు రాష్ట్రా ముఖ్యమంత్రి ఆలోచించ వలసిందిగా అన్నదమ్ముల వలె కలిసి ఉన్న రెండు రాష్ట్రాల మాల, మాదిగలను అన్యాయం చేయవద్దని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పున పరిశీలించాలని రెండు రాష్ట్రాల మాలలం కోరుకుంటున్నాం. ఎన్నికలకు ముందు మెగా డీఎస్సీ., టీచర్ పోస్టులను భర్తీ చేస్తాము అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ వర్గీకరణ అనంతరం టీచర్ పోస్టులను భర్తీ చేస్తాము అని అనడం ఎంతవరకు సమంజసం అన్నారు.

# ఘనంగా సత్యసాయి జయంతి



**వంగర, నవంబర్23(వార్త):** వంగర మండలంలోని సత్యసాయి 99 వ జన్మ దినం వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ మండలం కొట్టిశ,మెట్ట మగ్గూరు తదితర గ్రామాల్లో బాబా వేడుకలను నిర్వహించి,అన్న సమారాధన కార్యక్రమంనునిర్వహించారు.ఆయన జన్మ దినం సందర్భంగా కొట్టిశ గ్రామంలో సత్యసాయి మందిరంలో ఎంపీపీ ఉత్తరావెల్లి సురేష్ ముఖర్జీ జ్యోతి (వెలిగించి)ప్రజ్వలన చేసి 99 వ జయంతి కేకు ను కట్ చేసి విద్యార్థులకు బహుమతులు ప్రదానంచేశారు. అదేవిధంగా మెట్ట మగ్గూరు గ్రామంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా సేవా సమితి సభ్యులు అరటి కట్ల సత్యన్నారాయణ బాబా చిత్ర పటానికిపూల మాల వేసి,జ్యోతిని వెలిగించి ఘనంగా వేడుకలను జరిపించటమే కాకుండా గ్రామస్థులు అందరూ పూజలు నిర్వహించి,భక్తులకు అన్న సమారాధన స్వయంగా చేశారు.కొట్టిశగ్రామంలో బాబాపూజలు చేసిన. అనంతరం ఈ సందర్భంగా ఎంపీపీ సురేష్ముఖర్జీ బమాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ , అణాలు కన్న గుణాలు మిన్న అనే మొదలగు బాబా వాక్యాలు(సూక్తులు)ను గుర్తు చేస్తూ



మానవతా విలువలు పరి రక్షించాలని తెలియు జేశారు .ఈరోజు వేకువ జామున సుప్రభాతం , నగరి సంకీర్తన భజన కార్యక్రమాలు చేసి తదుపరి 99వ బాబా వారి అభిషేకాలు జరిపినట్లు వివరించారు. అనంతరం స్వామి వారి ప్రసాదం పంపిణీ జరిగింది . ఈ కార్యక్రమములో బాల వికాస్ గురువు సత్యవతి (ఉమసాయి) ,కృష్ణశర్మ పంతులు భాస్కరరావు గురుస్వామి, మగ్గూరు సర్పంచ్ పొలిరెడ్డి రమేష్ ,స్వామి మాలలో, బాలవికాస్ విద్యార్దులు, సాయి యూత్ సభ్యులు, సాయిభక్తులు, ప్రజలు హాజరయ్యారు.

**పోలాకి, నవంబర్ 23(వార్త):** ప్రేమసాయి సత్యసాయి బాబా 99వ జయంతి వేదికలు మండలంలో ఘనంగా నిర్వహించారు. పిన్నింటిపేట వెదుళ్ళలవలస పోలాకి, డోల గ్రామాల్లో ఉన్న సత్య సాయిబాబా మందిరాలలో శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీ సత్య సాయిబాబా జయంతి వేడుకలకు ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి – సుగుణమ్మ దంపతులు ముఖ్య అతిథిగా హాజరై సత్య సాయి బాబా ప్రత్యేక పూజలు చేసి, దర్శించుకున్నారు.అనంతరం పలువురు నిరు పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ బ్యాంకు చైర్మన్ డోల జగన్ నరసన్నపేట పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ మిరియాపల్లి వెంకటప్పలనాయుడు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భైరి భాస్కరరావు మాజీ సర్పంచ్ ప్రతినిధి లుకలాపు రాంబాబు ఆర్.బి.రామన్న, డోల ఉదయ్ భాస్కర్, పొట్నూరు సత్యనారాయణ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు, సత్య సాయిబాబా భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**జలుమూరు, నవంబర్ 23(వార్త):** శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం చల్లవానిపేట గ్రామంలో సత్యసాయి బాబా 99వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున నుంచి అనేక పూజా కార్యక్రమాలు జరుపుకుంటూ, 150 మంది జీవజనులకు ఉచిత దుప్పట్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మధ్యాహ్నం అనేక ప్రాంతాల నుంచి వచ్చిన వేలాది మంది భక్తులకు అన్నప్రసాదాన్ని భజన మండలి అందజేసింది. సత్యసాయి భజన మండలి వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**నరసన్నపేట, నవంబర్ 23 (వార్త):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 99వ జన్మదిన వేడుకలలో భాగంగా నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి పాల్గొన్నారు. నరసన్నపేట మండలం కిల్లాం గ్రామంలో ఉన్న శ్రీ సత్య సాయి మందిరంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్య సాయి సూక్తులు నేటి మానవాళికి ఎంతో స్ఫూర్తిని కలిగిస్తాయని పేర్కొన్నారు.





**జలుమూరు, నవంబర్ 23(వార్త):** తిమడంలో సత్యసాయి సాయి బాబా జన్మదిన వేడుకలు నిర్వహించామని సాయిబాబా సేవా సమితి కన్వీనర్లు వెంకటరమణ, సింహాచలం, శ్రీను చంద్రభూషణ్ తెలిపారు. శనివారం స్వామివారి తిరువీధి నిర్వహించామని తెలిపారు. బాబా కలియుగ ప్రత్యక్ష దైవంగా పూజలు అందుకున్నారని తెలిపారు. ఇప్పటికీ ఆయన స్ఫూర్తితో సేవా కార్య క్ర మాలు, విద్యా సంస్థలు నిర్వహిస్తున్నారని తెలి పారు.

## ప్రత్యేక ఓటర్ల జాబితా పరిశీలన



**వంగర, నవంబర్23(వార్త):** ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా వంగర మండలంలోని ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని రాజాం నియోజకవర్గ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎల్.జోసఫ్ శనివారం పరిశీలించారు. అరసాడ, వంగర తదితర పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. అనంతరం ఆయన వంగర తహసీల్దారు కార్యాలయంలో తహసీల్దార్ డి.ధర్మరాజుకు ఓటర్ల జాబితా సవరణ తదితర అంశాలపై పలు అదేశాలు జారీ చేశారు. అనంతరం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. వంగర, రేగిడి ఆమదాలవలస, సంతకవిటి, రాజాం మండలాల నుంచి చేర్పులు 146, తొలగింపులకు 18,878దరఖాస్తులు వచ్చి నట్లు ఆయన వెల్లడించారు. అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాలని ఈ సందర్భంగా సంబంధిత బిఎల్ఒలను ఆదేశించామన్నారు.


## కోర్టు మార్పుపై జిల్లా జడ్జి పరిశీలన

**కాశీబుగ్గ, నవంబర్ 23(వార్త):** పలాసలో కోర్టు భవనం మార్పు చేసేందుకు జిల్లా జడ్జి జూనైద్ మహ్మద్ అబ్దుల్లా, పలాస జూనియర్ సివిడ్ జడ్జి యు.మాధురితో కలిసి శనివారం పరిశీలన చేశారు. ప్రస్తుతం వలాసలో ఉన్న కోర్టు భవనం ఆయన పరిశీలన చేసి న్యాయవాదులకు కాని కక్షిదారులకు కాని సౌకర్యకరంగా లేదని, దీనిపై గతంలో కూడా తమకు ఇక్కడ పనిచేసిన న్యాయమూర్తులు, న్యాయవాదులు జిల్లా జడ్జికి తెలిపారు. ప్రస్తుతం ఉన్న కోర్టు భవనంలో కనీస సౌకర్యాలు లేవని నూతన భవనం ఎంపిక చేయాలని జిల్లా జడ్జి సూచనలు మేరకు స్థానిక న్యాయమూర్తి యు.మాధురి గతంలో పలు భవనాలు పరిశీలన చేశారు. శనివారం జిల్లా జడ్జి పలాస రావడంతో పలాస తాహిసిల్దార్ కార్యాలయంకు అనుకొని ఉన్న ఎస్ ఎఫ్ ఎస్ హాస్టల్ భవనాన్ని జిల్లా జడ్జి పరిశీలన చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ భవనంలో అన్ని సౌకర్యాలు సమకూర్చుకునే అవకాశం ఉందని , అదే విదంగా పార్కింగ్ స్థలం కూడా ఉందని దీనిపై స్థానిక పలాస న్యాయమూర్తి, న్యాయవాదులు చర్చించుకొని



సోమవారం నాటికి తమకు నివేదిక పంపించాలన్నారు. నివేదికఅందిన వెంటనే తాను హైకోర్టుకు పంపడం జరుగుతుందని జిల్లా జడ్జి జూనైద్ మహ్మద్ అబ్దుల్లా, పలాస న్యాయమూర్తి యు.మాధురి, పలాస బార్ అసోసియేషన్ కు చెందిన న్యాయవాదులకు సూచించారు. ఈ పరిశీలనలో వలాస బార్ అసోసియేషన్ చెందిన న్యాయవాదులుతో పాటు, కాశీబుగ్గ సి.ఐ. డి.మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ శాఖ కార్యాలయం తనిఖీ



**నరసన్నపేట, నవంబర్ 23(వార్త):** నరసన్నపేటలోని స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి జిల్లా డిప్యూటీ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు రికార్డులు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల కిందట ఉన్న కేసులపై వెంటనే బైండోవర్ కేసులు చేపట్టాలన్నారు ఎమ్మార్పీ ధరలకే అమ్మే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ఆయనతోపాటు సిఐ రమణమూర్తి పాల్గొన్నారు.

## రోడ్లు నిర్మాణ పనులు ప్రారంభం



**కొత్తూరు, నవంబర్ 23 (వార్త):** మండలంలోని కర్లెమ్మ గ్రామ పంచాయతీలోని నేతాజీ నగర్ కాలనీ 4 వ వార్డ్ లో శనివారం సుమారు 3.5 లక్షల నిధులతో నూతన సి.సి రోడ్ పనులు గ్రామ సర్పంచ్ లోతుగడ్డ భగవాన్ నాయుడు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ కొత్తూరు టీడీపీ మండల అధ్యక్షులు ఎద్దు దాసు నాయుడు, కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకట కృష్ణ, ఎద్దు శ్రీను,వార్డ్ నెంబర్లు మునకాల సంతోష్, టొంపల రామకృష్ణ, మడపాన రాజారావు, కామాక హిమగిరి తదితరులు పాల్గొన్నారు.

## కొత్తూరు ఎస్ఐగా అమీర్ అలీ



**కొత్తూరు,నవంబర్ 23 (వార్త):** కొత్తూరు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా ఎం.డి అమీర్ అలీ బాధ్యతలు స్వీకరించారు. అంతకు ముందు పాతపట్నం, నందిగాం పోలీస్ స్టేషన్లలో ఎస్సైగా విధులను నిర్వర్తించారు. కొత్తూరులో విధులు నిర్వహించిన ఎస్సై ఎం.ఎ అహమ్మద్ ఇంటిలిజెన్స్ డిపార్ట్మెంట్కు బదిలీపై వెళ్లారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక





## లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయండి



శ్రీకాకుళం లీగల్, నవంబర్ 23(వార్త): రానున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జునైద్ అహ్మద్ మౌలానా అన్నారు. జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ స్థానిక జిల్లా కోర్టు భవనంలో జిల్లాలో గల న్యాయమూర్తులతో ఆన్లైన్లో సమావేశం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 14వ తేదీ జరుగనున్న లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి ఆర్.సన్యాసి నాయుడు, న్యాయవాదులు పాల్గొన్నారు.



# ఉద్దానంలో..
# మరో ఉద్యమం

**✳ గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టును వ్యతిరేకిస్తున్న రైతులు ✳ 1383 ఎకరాల భూముల సేకరణలో అధికారులు ✳ త్వరలో నోటిఫికేషన్ ✳ భూములు ఇచ్చేది లేదంటున్న ఉద్దాన రైతులు ✳ ప్రారంభమైన నిరసనలు, సమావేశాలు ✳ రంగంలోకి దిగిన ప్రజా సంఘాలు**



**మందస, నవంబరు 23(వార్త):** శ్రీకాకుళం జిల్లాలోని పలాస నియోజకవర్గంలో గల మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలో గ్రీన్‌ఫీల్డ్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్రం సన్నాహాలు చేస్తోంది. కార్గోకు సంబంధించిన ఈ పోర్టు నిర్మాణానికి 1383 ఎకరాలు అవసరంగా అధికారులు గుర్తించారు. భూముల పరిశీలన కూడా ప్రారంభమయింది. ఈ ప్రాంతం అభివృద్ధికే ఎయిర్‌పోర్టు నిర్మాణమని ప్రభుత్వం, అధికారులు చెబుతున్నారు. కానీ, ఎప్పటి నుంచో జీడి, మామిడి, కొబ్బరి, మునగ తదితర పంటలపై ఆధారపడి బతుకుతున్నామని ఉద్దానవాసులు చెబుతున్నారు. ఎయిర్‌పోర్టు నిర్మాణానికి అవసరమైన భూములను ఇవ్వడానికి రైతులు నిరాకరిస్తున్నారు. అంతేకాకుండా ఇప్పటికే నిరసనలను, ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నారు. దీంతో ప్రజాసంఘాలు కూడా రంగంలోకి దిగి రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నాయి. ఈ పోర్టు నిర్మాణానికి అత్యధికంగా మందస మండలంలోని భూములను గుర్తించారు. అధికారుల వివరాల ప్రకారం ఒక్క మందస మండలంలోని బిడిమిలో 929.61 ఎకరాలు, భేతాళపురంలో 94.87ఎకరాలు, లక్ష్మీపురంలో 24.45 ఎకరాలు, వజ్రపుకొత్తూరు మండలంలోని చీపురుపల్లి పంచాయతీలో 127.57 ఎకరాలు, మెట్టూరులో 207.21 ఎకరాలు అవసరంగా గుర్తించారు. భూసేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడానికి కూడా అధికారులు సిద్ధమవుతున్నారు. ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్‌పోర్టు నిర్మాణాన్ని చేపట్టం సరికాదని జిల్లాలోని పలు ప్రజా సంఘాలు తమ నిరసనలు తెలుపుతున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని ఏఐకెయంయస్ జిల్లా నాయకులు తాండ్ర ప్రకాష్, గొరకల బాలకృష్ణ, రాపాక మాధవరావు, అరుణోదయ నాయకులు సన్నశెట్టి రాజశేఖర్, మార్పు మల్లేశ్వరావు, పీవోడబ్ల్యు జిల్లా నాయకులు సవలాపురపు కృష్ణవేణి, పోతనపల్లి కుసుమ, కుత్తుం హేమక్క, పీవైయల్ జిల్లా నాయకులు సార జగన్, ఇఫ్టూ నాయకులు బర్ల గోపి, పోతనపల్లి మల్లేశ్వరావు డిమాండ్ చేశారు. ఎయిర్ పోర్టు అథారిటీ అధికారులు మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్ర తీరంలోని గ్రామాలను పరిశీలించి, ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఎంపిక చేసి సుమారు1383 ఎకరాల ప్రజల జీవనాధార భూముల్ని ప్రజల నుంచి కొనుగోలు చేసే యత్నాలకు పూనుకుంటున్నారని, ప్రజల ఆమోదం లేకుండా ఈ విధానం సరైంది కాదని వారు విమర్శించారు. ఉద్దానంలోని రైతులు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ నిరసన తెలియజేస్తున్నారని వివరించారు. ప్రజల ఆమోదం లేని ఇటువంటి నిర్మాణాలను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటుకు మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాందోళన లేవకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు.

File No.BIAC-13022/5/2024-LA-APADCL

**ANDHRA PRADESH AIRPORTS DEVELOPMENT CORPORATION LIMITED**

From
The Managing Director,
AP Airports Development Corporation Ltd,
4th Floor, IHC Corporate Office,
Mangalagiri,
Andhra Pradesh.

To
The District Collector,
Srikakulam District.

Sir,

**Lr.No.BIAC-13022/5/2024-LA-BIAC-LA-APADCL,C.No:-2590675,Dt:-24/10/2024**


**Sub:-** APADCL – Development of Green field Airport at palasa in Srikakulam District - Request to submit Sy.Nos with extents and estimated cost – Reg.
**Ref:-** Rc. No.1420/2024/G1, dated.03/10/2024, Of Collector's Office Srikakulam.

In this reference above cited the District Collector, Srikakulam has informed that an extent of Ac 1383.71cents is available at palasa in Srikakulam District for the development of Green field Airport as detailed below.

| Sl.No | Name of the Mandal | Name of the Village | Zeroyath (in Acres) | Govt. Land (in acres) | Total land (in acres) |
|---|---|---|---|---|---|
| 1. | Mandasa | Bidimi | 674.63 | 254.98 | 929.61 |
| 2. | Mandasa | Bethalapuram | 94.2 | 0.67 | 94.87 |
| 3. | Mandasa | Laxmipuram | 24.45 | 0 | 24.45 |
| 4. | Vajrapukotturu | Cheepurupalli | 115.12 | 12.45 | 127.57 |
| 5. | Vajrapukotturu | Metturu | 180.19 | 27.02 | 207.21 |
| | Total | | 1088.59 | 295.12 | 1383.71 |

In this regard the District Collector, Srikakulam is requested to furnish the above land survey Nos with extents and estimated cost at an early date so as to process the requisition proposal by the authority.

Cv Praveen Adhithya I A S




Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546